ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది: 21.04.2026 సమయం: 12.30 గంటలు

ముఖ్యాంశాలు

1. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈరోజు ఒడిశాలోని రూర్కెలాలో పర్యటించి పలు కీలక అభివృద్ధి ప్రాజెక్టులను ప్రారంభిస్తారు.

2. తమిళనాడుతో పాటు పశ్చిమ బెంగాల్‌లో మొదటి విడత ఎన్నికల ప్రచారం ఈరోజు సాయంత్రం ముగుస్తుంది.

3. ఈరోజు జాతీయ సివిల్ సర్వీసెస్ దినోత్సవం సందర్భంగా రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి, ప్రధానమంత్రి, హోం మంత్రి - సివిల్ సర్వెంట్లకు శుభాకాంక్షలు తెలిపారు.

4. ఐపీఎల్ క్రికెట్ లో భాగంగా ఈ రోజు హైదరాబాద్‌లో జరిగే మ్యాచ్ లో సన్‌రైజర్స్ హైదరాబాద్, ఢిల్లీ క్యాపిటల్స్ జట్లు తలపడతాయి.

## PREZ VISIT ROURKELA

రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈరోజు ఒడిశాలోని రూర్కెలాలో పర్యటించి పలు కీలక అభివృద్ధి ప్రాజెక్టులను ప్రారంభిస్తారు. సివిల్ టౌన్‌షిప్‌లో 'రూర్కెలా వన్' ప్రాజెక్టును ప్రారంభిస్తారు. ఇందులో ఇంటిగ్రేటెడ్ కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్, ఒక గిరిజన మ్యూజియం, ఒక ఆడిటోరియం ఉన్నాయి. కోయల్ నగర్‌లోని - మెగా రిక్రియేషనల్ పార్క్, ఛెండ్ కాలనీలోని ప్లానిటోరియంను రాష్ట్రపతి వర్చువల్ గా ప్రారంభిస్తారు. పన్పోష్ సర్క్యూట్ హౌస్‌లో వివిధ సంస్థల ప్రతినిధులతో రాష్ట్రపతి సమావేశం అవుతారు. అనంతరం సాయంత్రం ఢిల్లీకి తిరుగుప్రయాణం అవుతారు.

**NSD**

**WB-TN CAMPAIGN**

తమిళనాడుతో పాటు పశ్చిమ బెంగాల్‌లో మొదటి విడత ఎన్నికల ప్రచారం ఈరోజు సాయంత్రం ముగియనుంది. తమిళనాడులో ఒకే దశలో, పశ్చిమ బెంగాల్‌లో మొదటి దశ పోలింగ్ ఈనెల 23న జరగుతుంది. పశ్చిమ బెంగాల్‌లో రెండో దశ పోలింగ్ ఈనెల 29న జరుగుతుంది. అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల ఓట్ల లెక్కింపు మే 4వ తేదీన జరుగుతుంది. పశ్చిమ బెంగాల్‌లో గురువారం 16 జిల్లాల్లోని 152 నియోజకవర్గాల్లో పోలింగ్ జరగనున్న నేపథ్యంలో, ప్రధాన రాజకీయ పార్టీలు ప్రచారం ముమ్మరం చేశాయి. కేంద్ర హోం మంత్రి అమిత్ షా ఈరోజు సిలిగురి, పశ్చిమ వర్ధమాన్, పశ్చిమ మేదినీపూర్, తూర్పు మేదినీపూర్ జిల్లాల్లో పార్టీ అభ్యర్థులకు మద్దతుగా బహిరంగ సభల్లో ప్రసంగిస్తారు. తృణమూల్ కాంగ్రెస్ అధినేత్రి మమతా బెనర్జీ - పూర్బా మేదినీపూర్ లోని హల్దియా, ఉత్తర 24 పరగణాల జిల్లాలోని బరాక్‌పూర్, జగత్‌దల్, కోల్‌కతాలోని జోరాసాంకోలో బహిరంగ సభల్లో ప్రసంగిస్తారు. పశ్చిమ బెంగాల్‌లో స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా, పారదర్శకంగా ఎన్నికలు నిర్వహించడానికి ఎన్నికల సంఘం అన్ని చర్యలు తీసుకుంటుందని ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ తెలిపారు.

**NSD**

**INDIA KOREA BUSINESS- GOYAL**

భారత్, కొరియా మధ్య ద్వైపాక్షిక వాణిజ్యం ప్రస్తుతం 27 బిలియన్ డాలర్లుగా ఉందని, రాబోయే నాలుగేళ్లలో ఈ సంఖ్యను రెట్టింపు చేయాలనే ఉమ్మడి లక్ష్యాన్ని కలిగి ఉన్నామని కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్ తెలిపారు.

నిన్న న్యూఢిల్లీలో జరిగిన 'ఇండియా-కొరియా బిజినెస్ ఫోరం' ప్రారంభ సదస్సులో మాట్లాడుతూ ఆయన..... ఈ పర్యటన ఇరు దేశాల సంబంధాల్లో ఒక కొత్త అధ్యాయాన్ని ప్రారంభించే దిశగా కీలక అడుగు అని అభివర్ణించారు.

## Byte -Piyush Goyal

కొరియన్ సంస్థలు విస్తృత శ్రేణి ఉత్పత్తులు, సేవలను అందించడం ద్వారా భారతదేశ అభివృద్ధికి సహకరిస్తున్నాయని ఆయన పేర్కొన్నారు. ప్రస్తుతం **4** ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఉన్న భారత్, 2047 నాటికి 30 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఎదగాలని లక్ష్యంగా పెట్టుకుందని చెప్పారు.

**NSD**

## RAJNATH-GERMANY VISIT

రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ భారత్, జర్మనీ దేశాల మధ్య వ్యూహాత్మక రక్షణ భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేసేందుకు ఈరోజు నుండి మూడు రోజుల పాటు జర్మనీలో పర్యటిస్తారు. జర్మనీ రక్షణ మంత్రి బోరిస్ పిస్టోరియస్ తో ద్వైపాక్షిక చర్చలు జరుపుతారు. ప్రస్తుత రక్షణ సహకార కార్యక్రమాలను సమీక్షించడంతో పాటు, కొత్త మార్గాలను అన్వేషించడానికి ఈ పర్యటన ఒక అవకాశాన్ని కల్పిస్తుందని రక్షణ మంత్రిత్వ శాఖ తెలిపింది. రక్షణ పారిశ్రామిక సహకారాన్ని పెంపొందించడం, సైనిక సంబంధాలను బలోపేతం చేయడం, సైబర్ సెక్యూరిటీ, కృత్రిమ మేధ, డ్రోన్ల వంటి అభివృద్ధి చెందుతున్న రంగాలలో అవకాశాలను అన్వేషించడంపై చర్చిస్తారు.  ఇరువురు రక్షణ మంత్రుల సమక్షంలో రక్షణ పారిశ్రామిక సహకార ప్రణాళిక 'ఐక్యరాజ్యసమితి శాంతి పరిరక్షణ కార్యకలాపాల శిక్షణ'లో సహకారం కోసం కీలక ఒప్పందాలు జరిగే అవకాశం ఉంది.

**NSD**

## PREZ-CIVIL SEVICE DAY

ఈరోజు జాతీయ సివిల్ సర్వీసెస్ దినోత్సవం సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ఉపరాష్ట్రపతి సి.పి. రాధాకృష్ణన్, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, హోం మంత్రి అమిత్ షా - సివిల్ సర్వెంట్లకు శుభాకాంక్షలు తెలిపారు.

రాష్ట్రపతి ద్రౌపది ముర్ము - వినూత్నమైన, భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా ఉండే ప్రజాకేంద్రీకృత విధానాల రూపకల్పన నుండి, వాటిని క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేయడం వరకు - సివిల్ సర్వెంట్స్ చేసే కృషి కోట్లాది మంది ప్రజల జీవన విధానంపై ప్రభావాన్ని చూపుతుందన్నారు. ఉపరాష్ట్రపతి సి.పి. రాధాకృష్ణన్ - దేశ పరిపాలనా వ్యవస్థకు సివిల్ సర్వెంట్లు ఒక దృఢమైన స్తంభం వంటివారని అభివర్ణించారు.

క్షేత్రస్థాయి నుండి విధాన నిర్ణయాల వరకు, సివిల్ సర్వెంట్ల కృషి ప్రజల జీవితాల్లో మార్పులు తెస్తుందని, దేశ పురోగతికి దోహదపడుతుందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చెప్పారు.

విధానాల అమలు, సమగ్రతతో ప్రజలకు సేవ చేయడంలో సివిల్ సర్వెంట్ల అంకితభావం దేశ నిర్మాణంలో కీలక పాత్ర పోషిస్తుందని కేంద్ర హోం మంత్రి అమిత్ షా అన్నారు.

**NSD**

## CREATIVITY AND INNOVATION DAY

ఈ రోజు అంతర్జాతీయ సృజనాత్మకత, ఆవిష్కరణల దినోత్సవాన్ని పాటిస్తున్నారు. మానవ అభివృద్ధిలోని అన్ని అంశాలలో సృజనాత్మకత, ఆవిష్కరణల పాత్రపై అవగాహన పెంచడానికి ఐక్యరాజ్యసమితి ఈ రోజును నిర్దేశించింది. విద్యా, శాస్త్రీయ, సాంస్కృతిక సంస్థ (యునెస్కో), 2005 కన్వెన్షన్‌ను అనుసరించి, దేశాలు తమ సృజనాత్మక పరిశ్రమలను బలోపేతం చేయడానికి కళాత్మక స్వేచ్ఛను ప్రోత్సహించడానికి ఐక్యరాజ్యసమితి సహాయపడుతుంది. "ప్రపంచ పురోగతి కోసం సృజనాత్మకతను ఉపయోగించుకోవడం," ఈ సంవత్సరం ఇతివృత్తంగా ఉంది.

**NSD**

## IPL

ఐపీఎల్ క్రికెట్ లో భాగంగా ఈ రోజు హైదరాబాద్‌లోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ స్టేడియంలో జరిగే మ్యాచ్ లో సన్‌రైజర్స్ హైదరాబాద్, ఢిల్లీ క్యాపిటల్స్ జట్లు తలపడతాయి. ఈ మ్యాచ్ రాత్రి 7 గంటల 30 నిమిషాలకు ప్రారంభమవుతుంది.

కాగా నిన్న రాత్రి అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోదీ స్టేడియంలో జరిగిన మ్యాచ్‌లో గుజరాత్ టైటాన్స్ పై ముంబై ఇండియన్స్ 99 పరుగుల తేడాతో విజయం సాధించింది.

**NSD**

**IMD WEATHER**

రానున్న రెండు రోజుల పాటు చండీగఢ్, ఢిల్లీ, హర్యానా, తూర్పు రాజస్థాన్, ఉత్తర ప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, జార్ఖండ్, పశ్చిమ బెంగాల్, పంజాబ్ విదర్భ ప్రాంతాలలో వడగాలులు వీస్తాయని భారత వాతావరణ శాఖ పేర్కొంది. ఈరోజు అరుణాచల్ ప్రదేశ్‌లో అక్కడక్కడా భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని ఈ శాఖ తెలిపిది. రానున్న రెండు రోజుల పాటు కోస్తా ఆంధ్రప్రదేశ్, పశ్చిమ బెంగాల్, కేరళ, మాహే, తమిళనాడు, పుదుచ్చేరి, కారైకల్ ప్రాంతాలలో వేడి, తేమతో కూడిన వాతావరణ పరిస్థితులు నెలకొంటాయని ఐఎండి తెలియజేసింది.

**NSD**

**PIB FACT CHECK- MUDRA**

ప్రధానమంత్రి ముద్రా యోజన కింద, 860 రూపాయల ఒప్పంద రుసుము చెల్లించగా, ఏడు లక్షల రూపాయల రుణం మంజూరు చేస్తున్నట్లుగా జారీ చేసిన ఒక నకిలీ ఆమోద పత్రాన్ని ప్రభుత్వం ఖండించింది. ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో (పిఐబి) ఫ్యాక్ట్ చెక్ యూనిట్ ఆ లేఖను నకిలీదని పేర్కొంది. మైక్రో యూనిట్స్ డెవలప్‌మెంట్ అండ్ రీఫైనాన్స్ ఏజెన్సీ (ముద్రా) సూక్ష్మ పారిశ్రామికవేత్తలకు లేదా వ్యక్తులకు నేరుగా రుణాలు ఇవ్వదని పిఐబి స్పష్టం చేసింది. నాన్-బ్యాంకింగ్ ఫైనాన్షియల్ కంపెనీలు, మైక్రోఫైనాన్స్ సంస్థలు, సొసైటీలు, ట్రస్టులు, సెక్షన్ 8 కంపెనీలు, స్మాల్ ఫైనాన్స్ బ్యాంకులు, ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులతో సహా పెట్టుబడిదారులకు ముద్రా రీఫైనాన్సింగ్ మద్దతును అందిస్తుందని, ఇవి తయారీ, వాణిజ్యం, సేవలు, వ్యవసాయ అనుబంధ కార్యకలాపాలలో నిమగ్నమైన సూక్ష్మ, చిన్న వ్యాపార సంస్థలకు రుణాలు అందిస్తాయని పేర్కొంది.

**NSD**

**SJ:BK** **MP-I** **21.04.2026**

**PREZ VISIT ROURKELA**

President Droupadi Murmu will visit Rourkela in Odisha today to inaugurate a series of key development projects. The President is

scheduled to arrive in the Steel City at around 11:05 this morning. She will inaugurate the Rourkela One Project at Civil Township, which includes an Integrated Command and Control Centre, a tribal museum, and an auditorium. She will also virtually inaugurate a mega recreational park at Koel Nagar and a planetarium at Chhend Colony. During her visit, the President will meet representatives of various organisations at the Panposh Circuit House before departing at around 4:05 this afternoon. Elaborate arrangements have been made by the district administration and the Rourkela Municipal Corporation. A multi-layered security cover has been put in place, with senior police officials reviewing the preparedness. Cultural programmes will be held during the visit of the President, with participation expected from over one lakh people, including a large number of students from Sundargarh district in Odisha..

**Prakash Dash/Bhubaneswar/MAIL 0715HRS**

**WB-TN CAMPAIGN**

Campaigning for assembly elections in Tamil Nadu and first phase in West Bengal will end this evening. Single-phase polling in Tamil Nadu and first phase of voting in West Bengal is scheduled for 23rd of April. The second phase of polling in West Bengal will be conducted on 29th of April, with the counting of votes for all polling States and Union Territories to take place on 4th of May.

In West Bengal, major political parties are making their last push before 152 constituencies in 16 districts head to the polls on Thursday. BJP leader and Union Home Minister Amit Shah will address public rallies in Siliguri, West Bardhaman, West Medinipur and East Medinipur districts in support of party candidates today. Trinamool Congress chief Mamata Banerjee will address public rallies in Haldia of Purba Medinipur, Barrackpore and Jagatdal of North 24 Parganas district, and Jorasanko of Kolkata in support of party candidates. Political Leaders of other parties are also expected to join public meetings today.

Meanwhile, Chief Election Commissioner Gyanesh Kumar has asserted that the Election Commission will leave no stone unturned in holding free, fair and transparent polls in West Bengal. Interacting with officials involved in poll management, the CEC said the elections will be fear-free, violence-free and intimidation-free.

**SJ:BK** **MP-I**
**21.04.2026**
**RAJNATH-GERMANY VISIT**

Defence Minister Rajnath Singh will embark on a three-day visit to Germany from today to further strengthen the strategic defence partnership between the two countries. The Defence Ministry said, the visit will provide an opportunity to review the ongoing defence cooperation initiatives and identify new avenues for collaboration between the defence industries of both countries. During his visit, Mr Singh is scheduled to hold bilateral talks with his German counterpart Boris Pistorius. The discussions will focus on enhancing defence industrial collaboration, strengthening military-to-military engagements, and exploring opportunities in emerging domains such as cyber security, artificial intelligence, and drones.

A Defence Industrial Cooperation Roadmap and Implementing Arrangement for Cooperation in UN Peacekeeping Operations Training are likely to be signed in the presence of both Defence Ministers. The Defence Minister is also expected to interact with key representatives of the German defence industry, with a view to promoting joint development and co-production under the Make-in-India initiative. The visit aims to further deepen bilateral ties and contribute to regional and global peace, stability, and prosperity.

India and Germany share a strong and multifaceted strategic partnership, anchored in democratic values, rule of law, and a shared commitment to a rule-based international order. Defence and security cooperation has emerged as an important pillar of this partnership in recent years.

**<><>CB/SAKLEN/RISHU/0447/**

**VISHNU** **DP-I** **21.04.2026**
**PREZ-CIVIL SEVICE DAY**

President Droupadi Murmu, Vice President C P Radhakrishnan, Prime Minister Narendra Modi and Home Minister Amit Shah have extended their greetings to all civil servants on National Civil Service Day today. In a social media post, President Murmu said that the commitment of Civil Servants continues to strengthen responsive governance and reinforce public institutions. She noted that from the formulation of innovative, future-

oriented and citizen-centric policies, to their effective implementation on the ground, Civil Servant’s work significantly impacts the quality of life of millions. She asserted that as Bharat advances with renewed aspirations, the integrity and empathy of Civil Servants will be instrumental in bridging gaps, fostering inclusivity, and strengthening trust between the State and its citizens. She further wished the Civil Servants of the country to continue upholding the highest standards of public service and contribute meaningfully to the building of a more equitable and progressive nation.

In a social media post, Vice President C P Radhakrishnan has appreciated the Civil Servants for their dedication and exemplary service to the nation. While Describing them as the enduring pillar of India’s administrative framework, Mr Radhakrishnan said that their efforts in strengthening governance and delivering public services are of immense significance. He also noted that the theme for this year, Viksit Bharat: Citizen-Centric Governance and Development at the Last Mile, aligns with the vision of Viksit Bharat 2047 and underscores the Government’s commitment to transparent, accountable, and citizen-centric governance, with a strong emphasis on last-mile delivery and inclusive development.

In a social media post, Prime Minister Narendra Modi said that this is an occasion to further strengthen the resolve to work towards good governance and nation building. He emphasized that from the grassroots to policy-making, the efforts of civil servants touch countless lives and contribute to India’s progress. Mr Modi further wished the civil servants to continue serve with excellence, compassion and innovation while upholding the highest standards of duty.

Home Minister Amit Shah also wished Civil Servants of the nation on National Civil Servants Day. In a social media post, Mr Shah said that their dedication to implementing policies, strengthening governance, and serving citizens with integrity plays a vital role in nation-building. He also expressd hope that the occasion further fortify their commitment to contribute to the nation.

**<><><> VISHNU/1014 HRS**

**GAURAV DP-II 21.04.2026**

**CREATIVITY AND INNOVATION DAY**

World Creativity and Innovation Day is being observed today globally. The United Nations designated this day to raise awareness of the role of creativity and innovation in all aspects of human development. The United Nations Educational, Scientific and Cultural Organization (UNESCO),

following the 2005 Convention helps countries strengthen their creative industries and promote artistic freedom. The theme for this year is, "Harnessing Creativity for Global Progress," encouraging the use of new ideas to drive sustainable development and solve real-world challenges. The day emphasizes moving beyond conventional thinking in technology, education, and entrepreneurship to create a better, more sustainable future.

**CHIRAG/NET/1016 HRS**

**GAURAV DP-II 21.04.2026**

**DAY IPL**

In IPL Cricket, Sun Risers Hyderabad will face Delhi Capitals at Rajiv Gandhi International Stadium in Hyderabad at 7:30 this evening. Yesterday, Mumbai Indians defeated Gujarat Titans by 99 runs in a league-stage match at the Narendra Modi Stadium in Ahmedabad. Put into bat first, Mumbai Indians posted 199 runs for five wickets in 20 overs, riding on Tilak Varma's maiden unbeaten century in just 45 balls. In reply, Gujarat Titans were bundled out for 100 runs in 15.5 overs. Tilak Varma was named the player of the match.

**<>SHAILESH/NET/1052 HRS**

**SJ:BK MP-I 21.04.2026**

**IMD WEATHER**

The India Meteorological Department (IMD) has forecast heatwave conditions over Chandigarh, Delhi, Haryana, East Rajasthan, Uttar Pradesh, Chhattisgarh, Jharkhand, Gangetic West Bengal, Punjab and Vidarbha for next two days. The weather agency has predicted heavy to very heavy rainfall at isolated places over Arunachal Pradesh today. According to IMD, Coastal Andhra Pradesh, Gangetic West Bengal, Kerala, Mahe, Tamil Nadu, Puducherry and Karaikal will experience hot and humid weather conditions for next two days.

**<>CB/PRIYA/ADITYA/0452**

**GAURAV DP-I 21.04.2025**

**PIB FACT CHECK- MUDRA**

The Government has debunked a fake approval letter, claiming to grant a loan of seven lakh rupees under the Pradhan Mantri Mudra Yojana on payment of 860 rupees as agreement charges. The Fact Check Unit of the Press Information Bureau (PIB) has termed the letter as fake. PIB

clarified that the Micro Units Development and Refinance Agency (MUDRA) does not lend directly to micro-entrepreneurs or individuals. It noted that MUDRA provides refinancing support to last-mile financiers, including Non-Banking Financial Companies, Microfinance Institutions, societies, trusts, Section 8 companies, small finance banks, and regional rural banks, which in turn extend loans to micro and small business entities engaged in manufacturing, trading, services, and agri-allied activities.

**<><><> VISHNU/1151 HRS**